క్లుప్తంగా

డబుల్ బెడ్రూం ఇళ్లకు శంకుస్థాపన



మద్నూర్: మండలంలోని తడిహిప్పర్గాలో ఆదివారం డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణాలకు సర్పంచ్ గాయక్‌వాడ్ ప్రకాశ్ శంకుస్థాపన చేశారు. సొంత ఇంటి స్థలం ఉన్న వారికి ఇళ్లు నిర్మిస్తామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగమేశ్వర్ తెలిపారు. కార్యక్రమంలో చిన్న శక్కర్గా సర్పంచ్ గఫార్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



దోమకొండ: మండలంలోని సంఘమేశ్వర్ గ్రామంలో ఆదివారం కురుమ యువ చైతన్య సమితి క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్, వైస్ ఎంపీపీ పుట్ట బాపురెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగ్రె మధుసూదన్‌రావ్, సర్పంచ్ నరేష్, కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కార్యదర్శి బుయ్య శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు చెట్టుకూరి రజనీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి సంజీవ్, జిల్లా కోఆర్డినేటర్ అంబాల సాయి నిఖిల్, జిల్లా కార్యదర్శి పుల్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల భిక్షాటన




భిక్కనూరు: గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు రెండు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో మండల కేంద్రంలో ఆదివారం వారు భిక్షాటన చేశారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి తమకు వెంటనే వేతనాలు చెల్లించి ఆదుకోవాలని డిమాండు చేశారు.

ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చరూ!



పిట్లం: మండల కేంద్రంలోని విద్యుత్‌శాఖ కార్యాలయంఎదుట ప్రధాన రహదారి పక్కన ప్రమాదకరంగా గుంత ఉండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కారుతో పాటు పలువురు ద్విచక్రవాహన దారులు ఆ గుంతలో పడి తీవ్రంగా గాయపడ్డారు. అధికారులు స్పందించి ప్రమాదకరంగా రోడ్డు పక్కన ఉన్న గుంత పూడ్చివేయాలని స్థానికులు కోరుతున్నారు.

మొరం తవ్వకాలు.. కన్నెత్తి చూడని అధికారులు



నిజాంసాగర్: మండలంలోని ముగ్దుంపూర్ గ్రామ శివారులోని అటవీ, రెవెన్యూ స్థలాల్లో ఇష్టం వచ్చినట్లు మొరం తవ్వకాలు చేపడుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. ఎలాంటి అనుమతులు లేకుండా జేసీబీలు ఉపయోగించి టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా మొరం తరలిస్తున్నారు. అధికారులు స్పందించి మొరం తవ్వకాలను అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పంచాయతీ భవన నిర్మాణ పనులకు శ్రీకారం



బిచ్కుంద: మండలంలోని పుల్కల్‌లో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎంపీపీ అశోక్ పటేల్ ఆదివారం భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక్కో భవన నిర్మాణానికి రూ. 20 లక్షల ప్రకారం మండలంలోని 12 గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజు పటేల్, సొసైటీ చైర్మన్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా డంపింగ్ యార్డులు



బురుగుపల్లిలో నిరుపయోగంలో ఉన్న డంపింగ్ యార్డు



బూరుగుపల్లిలో..

- పాత బావులు, గుంతల్లో చెత్త పారబోత
- చెత్త సేకరించని పంచాయతీ కార్మికులు
- పట్టించుకోని అధికారులు
- ఆందోళన చెందుతున్న ప్రజలు
- కానరాని సేంద్రియ ఎరువుల ఉత్పత్తి

పెద్దకొడప్‌గల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులు నిరుపయోగంగా మారాయి. గ్రామాల్లో సేకరించిన చెత్తతో సేంద్రియ ఎరువులు తయారు చేసి తద్వారా పంచాయతీలు ఆదాయం పొందాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులు ఎక్కడా వినియోగంలో లేవు. మండలంలోని 23 గ్రామాల్లో డంపింగ్ యార్డులను నిర్మించారు. ఒక్కో డంపింగ్ యార్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 2.50 లక్షలు ఖర్చు చేసింది. డంపింగ్ యార్డుల్లో తడి, పొడి చెత్తను వేరు చేసి ఎరువు తయారీతో పాటు వానపాములను ఉత్పత్తి చేయాలని వీటిని నిర్మించారు. ఇక్కడ తయారైన ఎరువును రైతులకు విక్రయిస్తే పంచాయతీకి కొంత ఆదాయం సమకూరుతుంది. కానీ చెత్తతో ఎరువులు తయారు చేస్తున్న ఘటనలు ఏ ఒక్క గ్రామంలో మచ్చుకైనా కనిపించడం లేదు. డంపింగ్ యార్డులకు చెత్తను తీసుకురాకుండా గ్రామాల సమీపంలోని పాత వ్యవసాయ బావులు, గుంతల్లో పడేస్తున్నారు. గ్రామాల్లో ట్రాక్టర్ల సహాయంతో చెత్తను సేకరించాల్సి ఉన్నా పంచాయతీ పాలకవర్గం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. గత ఏడాది డంపింగ్ చెత్తతో సేంద్రియ ఎరువు తయారీ, వానపాముల ఉత్పత్తి చేసే విధానం గురించి అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చినా ప్రయోజనం లేకుండా పోయింది. ప్రజాధనంతో డంపింగ్ యార్డులను ఏర్పాటు చేసినా వాటిని వినియోగించు కోవడంలో విఫలమవుతున్నారు.

మండలంలోని అన్ని గ్రామలలో తడి, పొడి చెత్తను సేకరించేందుకు ప్రభుత్వం పంచాయతీలకు ట్రాక్టర్లను ఇచ్చింది. కొందరు సర్పంచ్‌లు సొంత పనులకు వినియోగించుకుంటున్నారు. శివాపూర్, బేగంపూర్, వడ్లం, కాటేపల్లి, పోచారం, పోచారం తండా, బురుగుపల్లి, పెద్ద దేవిసింగ్ తండా, కుబ్యా నాయక్ తండా, చిన్న దేవిసింగ్ తండా, సముందర్ తండా, విఠల్‌వాడి, లింగంపల్లి గ్రామాల్లో తడి, పొడి చెత్తను గ్రామ పంచాయతీ సిబ్బంది సేకరించడం లేదని ఆయా గ్రామాల ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా మండలంలో అంజని, బురుగుపల్లి, జాగనాథ్ పల్లి గ్రామల శ్మశాన వాటికలు అసంపూర్తిగా ఉన్నాయి. మిగతా గ్రామాల్లో శ్మశాన వాటికలు నిర్మించినా అందులో విద్యుత్, నీటి వసతి కల్పించలేదు.



అంజని గ్రామంలో అసంపూర్తిగా శ్మశాన వాటిక

జాతీయస్థాయిలో రాణించాలి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ శ్రీలత



క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ..

లింగంపేట: కబడ్డీ పోటీల్లో జాతీయ స్థాయిలో రాణించాలని జెడ్పీటీసీ శ్రీలత క్రీడాకారులకు సూచించారు. ఆదివారం మండలంలోని మాలోత్ తండాలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. క్రికెట్ తర్వాత యువత కబడ్డీపై ఆసక్తి చూపుతున్నారన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయతీల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తోందన్నారు. మాలోత్‌తండాలో నిర్మించిన క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 30 జట్లు వచ్చాయన్నారు. కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బండి రాజయ్య, సంతోష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అట్టెం శ్రీను, సిద్దిరాములు, ప్రకాష్‌నాయక్, పరుశురాం, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్ కార్మికులను ఆదుకోవాలి

కామారెడ్డి టౌన్: గల్ఫ్ కార్మికులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ బంధు ప్రకటించాలని బీఎల్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సిద్దిరాములు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విజ్ఞాన భారతి కళాశాలలో గల్ఫ్ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ డి. లింగమయ్య అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. సిద్దిరాములు మాట్లాడుతూ రాష్ట్రంలోని గల్ఫ్ కార్మికులు 15 లక్షల మంది వరకు ఉన్నారన్నారు. వీరిని ఆదుకునేందుకు గల్ఫ్ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వడ్ల సాయి కృష్ణ, సాయిలు, వెంకటి, సత్తయ్య, ఎల్లయ్య, శ్రీ నివాస్, మురళి, బాగయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఎల్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్దిరాములు

ప్రతిభను గుర్తించేందుకే పరీక్ష



ఎస్ఎఫ్ఐ నిర్వహించిన ప్రతిభ పరీక్షా పత్రాన్ని విడుదల చేస్తున్న ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రావు, ఇతరులు

కామారెడ్డి టౌన్: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు ప్రతిభా పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని సాందీపని కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. ఆదివారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శ్రీ సాందీపని, శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహించారు. దాదాపు వెయ్యి మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ప్రతిభ చూపిన వారికి త్వరలో బహుమతులు అందజేయనున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, శ్రీ ఆర్యభట్ట కళాశాల కరస్పాండెంట్ గురువేందర్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు అల్తాఫ్, ప్రహ్లాద్, అవినాష్ వర్ధిని, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్దకొడప్‌గల్: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాలకు రూ. 100 ఫీజుల చెల్లించి వచ్చే నెల 6వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నళిని ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా 6 నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు.

మైనర్ బ్రిడ్జి నిర్మాణాలకు నిధులు మంజూరు

రాజంపేట: మండలంలోని పలుచోట్ల మైనర్ బ్రిడ్జి నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. వర్షాకాలంలో లో లెవల్ వంతెనలు దాటాలంటేనే భయం భయంగా ఉంటుంది. బ్రిడ్జి నిర్మాణాలు పూర్తయితే దశాబ్దాల కాలంగా ఉన్న సమస్య తీరినట్లేనని స్థానికులు పేర్కొంటున్నారు. మండలంలోని లింగాయిపల్లి వద్ద మోండి వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రూ. 3.25 కోట్లు, రాజంపే మండలంలోని ఎల్లారెడ్డిపల్లి, కొండాపూర్ గ్రామాల పరిధిలోని వాగులపై ఒక్కో బ్రిడ్జి నిర్మాణానికి రూ.3.43 కోట్ల చొప్పున నిధులు మంజూరయ్యాయి.

జోరుగా రోడ్డు వెడల్పు పనులు



భిక్కనూరు: మండల కేంద్రంలో పాత జాతీయ రహదారికి ఇరువైపుల ఆక్రమణల తొలగింపు పనులను కొనసాగిస్తున్నారు. సర్పంచ్ తున్కి వేణు, ఉప సర్పంచ్ బోడ నరేషు ఈవో సదాశివ, బీఎస్పీ మండల అధ్యక్షుడు గంగ్లొ రవీందర్, కాంగ్రెస్ నేత గజ్జె సురేషు కూల్చివేత పనులను పరిశీలించారు. ఆదివారం రాత్రి 8 గంటల వరకు పనులు కొనసాగించారు. ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా సీఐ తిరుపయ్య ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

పురుగు మందుల వాడకం తగ్గించాలి

నిజాంసాగర్: పంటలకు విచ్చల విడిగా పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలని ఐఐఎల్ ఫౌండేషన్ ప్రతినిధి నరేశ్ రైతులకు సూచించారు. ఆదివారం మండలంలోని గాలీపూర్, ముగ్దుంపూర్ గ్రామాల్లో పురుగు మందులు వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు.

పార్కు నిర్మాణ పనులు వేగవంతం





పార్కులో ఏర్పాటు కోసం తెచ్చిన బొమ్మలు , పార్కులో కొనసాగుతున్న అభివృద్ధి పనులు

బాన్సువాడ టౌన్: బాన్సువాడలో పార్కుల నిర్మాణ పనులు వేగవంతంగా సాగుతున్నాయి. రెండు ఎకరాల్లో చిల్డ్రన్, మూడు ఎకరాల్లో మల్టీజనరేషన్ పార్కుల ఏర్పాటుకు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారు. రూ. 4 కోట్లతో పట్టణ వాసుల అహ్లాదం కోసం పార్కులు ఏర్పాటు చేస్తున్నారు. నెల రోజుల్లో పనులు పూర్తయ్యేలా ప్రణాళికను తయారు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఇతర రాష్ట్రాల నుంచి గుర్రపు బొమ్మలు, సేదతీరేందుకు కుర్చీలు, చిన్నారులు ఆడుకునేందుకు ఆట వస్తువులు తీసుకువచ్చారు. పార్కుల పనుల ను మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కాంట్రాక్టర్‌కు సూచనలు చేస్తున్నారు.

కల్యాణ మండపం నిర్మాణానికి విరాళం

భిక్కనూరు: మండల కేంద్రంలో పెద్దమ్మ ముదిరాజ్ కల్యాణ మండపం నిర్మాణానికి ముదిరాజ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున రూ. లక్ష విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు బండి రాములు, ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చలిమెడ యాదగిరి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నంద రమేషు, న్యాయవాది గజ్జెల భిక్షపతి, సంఘం ప్రతినిధులు ఉప్పరి రాములు, దేవుని సాయిలు, గంగళ్ల స్వామి, బండి సత్యనారాయణ, ఉప్పరి బాలు, భాసం స్వామి, తొడంగుల వెంకటేషం, నంద లింగం, తదితరులు పాల్గొన్నారు.



విరాళం ఇస్తున్న ముదిరాజ్ సంఘం ఉద్యోగులు

కార్యవర్గం ఎన్నిక

మెపా జిల్లా అధ్యక్షుడి నియామకం

కామారెడ్డి టౌన్: ముదిరాజ్ ఎంప్లాయిస్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) జిల్లా అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన బొక్కల వేణు నియమితులయ్యారు. ఈ మేరకు మెపా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు.



బొక్కల వేణు

అర్యవైశ్య సంఘం..



కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని విద్యానగర్ కాలనీ రోటరీ పార్క్ ఏరియా ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మోటూర్కారి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడిగా రాజేశ్వర్, గౌరవ అధ్యక్షుడిగా అయిత బాల్‌కిషన్, సలహాదారుడిగా తులసీదాస్, కార్యదర్శిగా సోమేష్‌కుమార్, ఉపకార్యదర్శిగా అయిత సంతోష్, కోశాధికారిగా చంద్రశేకర్ ఎన్నికయ్యారు.

దళిత హక్కుల పోరాట సమితి..



బాన్సువాడ టౌన్: దళిత హక్కుల పోరాట సమితి డివిజన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా అయ్యాల సంతోష్, అధ్యక్షుడిగా కాదేపురం గంగాధర్, ఉపాధ్యక్షులుగా సురేష్, దత్తు, మోహన్, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్, కార్యనిర్వహణ కార్యదర్శిగా రమేష్ ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా మారుతి, రాములు, గంగారం, సాయిలు, గంగాధర్, ప్రచార కార్యదర్శులుగా శ్రీనివాస్, పరశురాం, భూషణ్, సాయిలు, సలహాదారులుగా క్యాకయ్య, సాయిరాం, శ్రీకాంత్, శ్రీనివాస్, అశోక్, బాల్‌చందర్, డివిజన్ సలహాదారులుగా నర్సింలు ఎన్నికయ్యారు.

ఆధ్యాత్మికం

ఘనంగా శ్రీ కృష్ణ ధ్యాన మందిరం వార్షికోత్సవం



కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్ కాలనీలో ఉన్న శ్రీ కృష్ణ ధ్యాన మందిరం 12 వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు వేసిన శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆలయ పూజారి మహాంత శ్రీ మచాలే బాబా, ప్రతినిధులు కృష్ణాజిరావు, శివాజిరావు తదితరులున్నారు.

రవిదాస్ మహారాజ్ జయంతి



మద్నూర్: మండల కేంద్రంలో శ్రీ గురుసంత్ రవిదాస్ మహారాజ్ 646వ జయంతి సందర్భంగా మోచి కులసంఘం నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవిదాస్ మహారాజ్ జీవిత చరిత్ర గురించి వివరించారు. కార్యక్రమంలో స్థానికులు గాంధారికర్ మారుతి, ఉత్కర్ సంజయ్, జీవన్, సాయిలు, రవి, వెంకట్, నాగ్‌నాథ్, రాందాస్, లింగురాం, మాధవ్, రాములు పాల్గొన్నారు.

దయానంద్ సరస్వతి..



మద్నూర్: మండల కేంద్రంలోని ఆర్య సమాజ్‌లో మహర్షి దయానంద్ సరస్వతి జయంతి సందర్భంగా మందిరంలో హోమం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు తమ్మెవార్ రమేశ్, రాజేందర్ గోజే, ఆర్మూర్ హన్మండ్లు, రన్‌వీర్, సర్పంచ్ సూర్యకాంత్, బండి విజయ్, గోవింద్‌సేట్, సంజయ్, అజయ్, సంతోష్, కిష్టపటేల్, భగవాన్, బాల్‌కిషన్ పాల్గొన్నారు.

శివ దీక్ష స్వాముల పడిపూజ



బాన్సువాడ టౌన్: శివ దీక్ష స్వాములు మహా పడి పూజ కార్యక్రమం అంగరంగా వైభంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 12 జ్యోతిర్లింగాలకు లింగ పూజ, అభిషేకం చేశారు. కార్యక్రమంలో శివదీక్ష స్వాములు సుభాష్, నాగనాథ్ అప్ప, పోశీరం, హన్మండ్లు, జగన్, గురువినయ్, ముదిరెడ్డి విఠల్ రెడ్డి, వీరప్ప, రాజు, రత్నాకర్ తదితరులు ఉన్నారు.

భక్తితో దేవుడిని ఆరాధించాలి

ఎల్లారెడ్డిరూరల్: భక్తితో దేవుడిని ఆరాధించాలని ప్రజాపిత బ్రహ్మకుమారి జయదీదీ అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విద్యాలయంలో శివరాత్రి ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భగవంతుడిని ఆరాధించి దేవుడికి దగ్గర కావాలన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు



కామారెడ్డి టౌన్: దేవునిపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శశికాంత్‌శర్మ, శ్రీనివాస్‌రావుల ఆధ్వర్యంలో అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో శివ భిక్ష కమిటి అధ్యక్షుడు నిట్టు నారాయణరావు తదితరులున్నారు.

సాయిబాబా ఆలయంలో యజ్ఞం



దోమకొండ: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో యజ్ఞం నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా గణపతిపూజ, పుణ్యావచనం, అఖండ దీపారాధన, రుత్వికరణ, నవగ్రహ కలశ స్థాపన చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగుల రాంచంద్రం, ప్రతినిధులు సబ్బని జగదీష్, కన్నా దామోదర్, ప్రవీణ్ కుమార్, గుడ్ల విజయ్, వట్పాల సాయిబాబా, మందిర దాత పొష్కంటి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలి



రైస్‌మిల్‌ను ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

రుద్రూర్: మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రామ్‌రాజ్ ఆగ్రో ఇండస్ట్రీ(రైస్ మిల్)ని ఆదివారం డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో ఇండస్ట్రీలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. నిరుద్యోగులకు అవకాశాలు కల్పించాలన్నారు. రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, రైతు బంధు మండల కన్వీనర్ తోట సంగయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ సంజీవులు పాల్గొన్నారు.